



ఎల్లమ్మగుండమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్

## మినీ ట్యాంక్ బండ్‌గా ఎల్లమ్మ గుండమ్మ చెరువు

ఎల్లమ్మ గుండమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు. ఇక్కడ ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. ప్యాసింజర్, స్పీడ్, పైడల్ బోట్లను అందుబాటులోకి తెచ్చారు. వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్‌పై ఎల్ఈడీ లైట్లను అమర్చారు. రాత్రి వేళల్లో ఎల్లమ్మగుండమ్మ చెరువు అందాలు ప్రజలను కనువిందు చేస్తున్నాయి. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు.



నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ఆర్అండ్‌బీ అతిథి గృహం



# మంత్రపురి.. ప్రగతి సిరి

- కాంగ్రెస్ హయాంలో కల్లోలం
- బీఆర్ఎస్ పాలనలో సౌభాగ్యం
- బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం
- డబుల్‌బెడ్రూంలతో సొంతింటి కల సాకారం
- కాటారం రెవెన్యూ డివిజన్, రామగిరి, పల్మెల మండలాల ఏర్పాటు
- తీరిన ఇక్కడి ప్రజల కష్టాలు

పెద్దపల్లి, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): మంథనివాసుల దశబ్దాల దారిద్ర్యాన్ని దూరం చేసేందుకు తెలంగాణ సర్కారు కంకణం కట్టుకున్నది. భారీగా నిధులు మంజూరు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టించింది. మహదేవపూర్, పల్మెల, మహాముత్తారం, కాటారం నాలుగు మండలాల అడవి బిడ్డల ఏండ్లనాటి కలను సాకారం చేస్తూ రూ.119 కోట్లతో 108 కిలో మీటర్ల రింగ్ రోడ్డు నిర్మించి కుగ్రామాలకు సైతం రవాణా సౌకర్యం కల్పించింది. రూ.కోటితో ముకునూర్–కనుకునూర్ రహదారి, రూ.2 కోట్లతో నీలంపల్లి బ్రిడ్జి, రూ.2.45 కోట్లతో బూరుగుగూడెం–దమ్మూరు రోడ్డు, రూ.4.80 కోట్లతో సర్వాయిపేట బ్రిడ్డి, రూ.1.18 కోట్లతో అంబట్‌పల్లి–రాపల్లికోట రోడ్డు, రూ.26 కోట్లతో కాళేశ్వరం–దామెరకుంటకు డబుల్‌లేన్ రోడ్డు, రూ. 5.25 కోట్లతో పంకెన తీగలవాగుపై వంతెన, రూ. 6.45 కోట్లతో పెద్దవాగుపై, రూ. 2.95 కోట్లతో లెంకలగడ్డలో వాగుపై బ్రిడ్జిలను నిర్మించింది. రూ.50 కోట్లతో ముత్తారం మండలం ఖమ్మంపల్లి బ్రిడ్జిని సైతం నిర్మించింది. మరో రూ.50 కోట్లతో ముత్తారం మండలం ఓడెడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ వంతెనల నిర్మాణంతో భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు రవాణా సౌకర్యం చేరువైంది. రూ.60 కోట్లతో మంథని నుంచి అన్ని మండలాలకు డబుల్ రోడ్ల నిర్మించింది. రూ.11 కోట్లతో ముత్తారం నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం రోడ్డు, రూ.14 కోట్లతో కేశనపల్లి నుంచి నాగెపల్లి రోడ్డు, రూ.2.22 కోట్లతో మైదంబండ నుంచి సర్వారం రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. రూ.5 కోట్లతో మంథని బొక్కలవాగుపై మరో వంతెనకు పూర్తి చేశారు. రూ.2.50 కోట్లతో మంథని–సూరయ్యపల్లి జలవంచ వాగుపై వంతెనను నిర్మించారు.రూ.2.40 కోట్లతో బట్టుపల్లి, ఖాన్‌సాయిపేట బ్రిడ్జి, రూ.60 లక్షలతో కాటారం మండలం భస్వాపూర్ కాజ్‌వే, రూ.18 కోట్లతో మంథని– రామగుండం రోడ్డు, రూ.28 కోట్లతో మంథని–పెద్దపల్లి రోడ్లను నిర్మించారు. రూ.5 కోట్లతో మల్హార్ మండలం చిన్నతూండ్ల–పెద్దతూండ్ల వంతెన, రూ.7 కోట్లతో పెద్దతూండ్ల–శాత్రావజ్‌పల్లి వంతెన అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేశారు. ఇవే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా వందల కోట్ల రూపాయల ప్రత్యేక ని ధులతో రోడ్డు, డబుల్ రోడ్ల నిర్మాణాలను చేపట్టి ప్రతీ గ్రామానికి రహదారిని నిర్మించారు.



## బల్దియాగా మంథని ఆవిర్భా వం

మేజర్ పంచాయతీగా ఉన్న మంథనిని సర్కారు 2018 ఆగస్టు 2న మున్సిపాలిటీగా చేసింది. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతో పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు విడుదల చేస్తున్నది. మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ మౌలిక వసతుల కోసం వెచ్చిస్తున్నారు. మంథని మున్సిపాలిటీ ఏర్పాటుతో శివారు ప్రాంతాలైన ఎక్లాస్‌పూర్, కూచిరాజ్‌పల్లి, మల్లెపల్లి వరకు మంథని–పెద్దపల్లి, మంథని–కాటారం, మంథని– గోదావరిఖని ప్రధాన రహదారుల వైపు భూములకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. పుట్ట మధూకర్ ప్రత్యేక కృషితో 2019 సెప్టెంబరు 6న డీఎంఎఫ్‌టీ ద్వారా బొక్కలవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.6.36 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేశారు. బొక్కలవాగులో చెక్ డ్యామ్ నిర్మాణం తరువాత మత్తడి దూకుతున్న నీటిని చూస్తూ ఇటు ప్రయాణికులు, అటు పట్టణ ప్రజలు ఆనందానికి లోనవుతున్నారు. నిత్యం వేలాది వాహనాల్లో మంథనికి వచ్చి పోయే ప్రయాణికులకు నిండుకుండలా ఉండే చెక్ డ్యామ్ కనువిందు చేస్తోంది.

## కాళేశ్వరంతో మంథని ఖ్యాతి విశ్వవ్యాప్తం

అపర భగీరథుడు కేసీఆర్ తెలంగాణ రైతుల సాగు నీటి కష్టాలను తీర్చిదిద్దేందుకు ఇక్కడి గోదావరి నదిపై బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంథని ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఇందులో భాగంగా లక్ష్మీ, సరస్వతీ, పార్వతీ బరాజ్‌లు, పంపుహౌస్‌ల నిర్మాణాలతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు సాగునీరు, కోట్లాది మందికి తాగునీరు అందిస్తోంది. లక్ష్మీ, పార్వతీ, సరస్వతీల బరాజ్ కమ్ బ్రిడ్జిల నిర్మాణాలతో గోదావరి అవతలి వైపు ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో పాటు మంచిర్యాల జిల్లాతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడ్డాయి. నిత్యం వేలాది పర్యాటకులు బరాజ్‌లు, పంపుహౌస్‌లను సందర్శిస్తూ ఇక్కడి ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తున్నారు.

## తీరిన సింగరేణి ప్రభావిత గ్రామాల కష్టాలు

దీపం కింది చీకటిలా సింగరేణి భూనిర్వాసితుల సమస్యలు ఉండేవి. రామగుండం–1 పరిధిలోని సింగరేణి 11ఇంక్లైన్ విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోయిన రామగిరి మండలం జల్లారం పంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి, పెద్దంపేట్, వకీల్‌పల్లి భూగర్భ గనుల విస్తరణలో సర్వస్వం కోల్పోయారు. వీరి సమస్యలు బీఆర్ఎస్ సర్కార్ వచ్చే వరకు కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే చందంగా ఉండేవి. ఓసీపీ–3 పరిధిలోని రచ్చపల్లి, అక్కెపల్లి, అడ్యాల గ్రామాల భూనిర్వాసితుల సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోలేదు. అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించారు. మెరుగైన పరిహారం, పునరావాస కాలనీలు నిర్మించి సకల సౌకర్యాలు కల్పించారు.

## చెరువుల సుందరీకరణ

మంథనిలోని రావుల, తమ్మి చెరువు కట్టలతో పాటు బొక్కలవాగుకట్టను సుందరీకరించారు. ఇందుకు కోట్లాదిగా నిధులు వెచ్చించారు. కట్టలపై వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, బతుకమ్మ ఘాట్, వివిధ రకాల పూల మొక్కలను పెంచారు. బొక్కల వాగు కట్టపై రూ. 1.99 కోట్లు, రావుల చెరువుకట్టపై రూ. 30లక్షలు, తమ్మి చెరువు కట్టపై రూ. 30లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు పూర్తై రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. పట్టణంలోని పాత పెట్రోల్ పంపు చౌరస్తా నుంచి డిపో వరకు ఇరువైపులా డబుల్ బీటీ రోడ్డు నిర్మాణంతో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయించారు. డివైడర్లలో వివిధ రకాల మొక్కలను ఏర్పాటు చేసి పట్టణాన్ని ప్రత్యేకంగా సుందరీకరించారు.

## బొక్కలవాగుపై డబుల్ వంతెన

మంథని బొక్కలవాగుపై మరో వంతెన నిర్మాణంతో మంథని కొత్త శోభ సంతరించుకున్నది. పుట్ట మధూకర్ ఇక్కడి ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో వంతెనను నిర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్కారు ఆర్‌డీఎఫ్(రూరల్ డెవలప్‌మెంట్) కింద 2016 జూలై నెలలో రూ.5 కోట్ల నిధులను విడుదల చేయడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించారు. 100 మీటర్ల పొడవుతో డబుల్ రోడ్డు వెడల్పుతో వంతెన, 100 మీటర్లతో అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు.



మంథనిలోని బొక్కలవాగుపై ఉన్న రెండు వంతెనలు

## రెవెన్యూ డివిజన్‌గా కాటారం

ఉమ్మడి జిల్లాలో మారుమూల ప్రాంతమైన తూర్పు డివిజన్ కాటారం, మహదేవపూర్, మల్హార్, మహాముత్తారం మండలాలతో పాటు కొత్తగా ఏర్పాటైన పలిమెల మండలాన్ని కలుపుకొని ప్రభుత్వం గత నెలలో కాటారం రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసింది. దీంతో ఎన్నో ఏండ్లుగా ఆ ప్రాంత ప్రజలు ఇటు మంథని డివిజన్‌లో, అటు భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండగా కొత్తగా ఏర్పాటైన కాటారం డివిజన్ కిందకి ఈ మండలాలు చేరాయి. దీంతో కాళేశ్వరం భూసేకరణ, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అడుగులు పడ్డాయి.

## కొత్తగా రామగిరి, పలిమెల మండలాలు

ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం మండలాల పునర్విభజనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మంథని నియోజకవర్గంలో రెండు మండలాలను ఏర్పాటు చేసింది. రామగిరి, పలిమెల మండలాలను ఏర్పాటు చేసింది. దీంతో మహదేవపూర్ మండల కేంద్రానికి దాదాపు 50కిలో మీటర్ల దూరంలో, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుగా ఉన్న గ్రామాల ప్రజలకు పాలన పరమైన సేవలను అందించేలా నూతనంగా పల్మెల మండలాన్ని, సింగరేణి గనులు విస్తరించిన సెంటినరీకాలనీ పారిశ్రామిక ప్రాంతాన్ని రామగిరి మండలంగా ఏర్పాటు చేశారు. గతంలో ఏడు మండలాలు ఉండగా తాజాగా ఏర్పాటైన రెండుతో వీటి సంఖ్య తొమ్మిదికి చేరింది.



మహాముత్తారం మండలం కోనంపేటలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్



ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరుపై నిర్మించిన వంతెన

## నెరవేరిన పేదోడి సొంతింటి కల

పేదోడి సొంతింటి కలను బీఆర్ఎస్ సర్కారు సాకారం చేసింది. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంథనిలో దాదాపు 192 డబుల్‌బెడ్రూం ఇండ్లను మంజూరు చేయించారు. జడ్పీ చైర్మన్‌గా నిర్మాణాన్ని పూర్తి చేయించి 75 ఇండ్లను పంపిణీ చేయించారు. మిగిలిన ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నియోజకవర్గ లబ్ధిదారులు ఇండ్లను పొందిన వారిలో మొదటిస్థానంలో నిలిచారు.



మాతా శిశు ఆరోగ్య కేంద్రం

## మాతా శిశువుల పాలిట వరం.. ఎంసీహెచ్

ప్రభుత్వం, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవతో రూ.10 కోట్ల నిధులతో మంథనిలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్) గర్భిణులు, బాలింతలు, శిశువుల పాలిట వరంగా మారింది. గర్భ నిర్ధారణ నుంచి మొదలై పుట్టిన బిడ్డకు ఐదేండ్లు వచ్చే వరకు రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నారు.

# పెద్దపల్లి.. అభివృద్ధి పరవళ్లు

- విరివిగా నిధులు.. వేగంగా పనులు
- 2017లో జిల్లాగా అవతరణ
- నాటి పెద్ద'పల్లె' ..నేటి పెద్దపల్లి
- రహదారుల విస్తరణతో మారిన రూపురేఖలు
- సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్‌మంటున్న వీధులు
- భగీరథతో ఇంటింటికీ తాగునీరు
- సుందరంగా ఎల్లమ్మ గుండమ్మ చెరువు
- చేరువైన పాలనతో నిశ్చింతగా ప్రజలు

పెద్దపల్లి, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): పెద్దపల్లి ప్రాంతవాసులు జిల్లా కావాలని అడగకున్నా.. పాలనాదక్షుడు సీఎం కేసీఆర్ బొగ్గు, నీరు పుష్కలంగా ఉన్న రామగుండం, మంథనిని కలిపి ముందుచూపుతో 2017లో పెద్దపల్లిని జిల్లాగా ఏర్పాటు చేశారు. మేజర్ పంచాయతీగా ఉన్న పెద్దపల్లిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో దాదాపు రూ.వెయ్యి కోట్లతో ఎన్నో పనులు చేశారు. రూ.12 కోట్లతో మానేరు, హుస్సేన్‌మియా వాగుపై 17 చెక్ డ్యాంలు, రూ.150 కోట్లతో గల్లీల్లో సీసీ రోడ్లు నిర్మించారు. రూ.120 కోట్ల డీఎంఎఫ్‌టీ ఫండ్స్‌తో పనులు చేపట్టారు. రూ.11 కోట్లతో 27 గోదాంలు అందుబాటులోకి తెచ్చారు. నియోజకవర్గ కేంద్రాల నుంచి మండల కేంద్రాలకు డబుల్‌లేన్ రహదారులు, లింక్ రోడ్లు నిర్మించారు. సీహెచ్‌సీని జిల్లా దవాఖానగా అభివృద్ధి చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రధాన రోడ్లు విస్తరించి ట్రాఫిక్ ఇక్కట్లను దూరం చేశారు,



కలెక్టరేట్ సముదాయం



## అభివృద్ధి పథంలో పట్టణాలు

రాష్ట్రం సిద్ధించిన తర్వాత పెద్దపల్లి, సుల్తానాబాద్ పంచాయతీలు మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. జిల్లా కేంద్రంలో రూ.47 కోట్లతో సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించారు. మూడేండ్లలోనే సుమారు రూ.2 కోట్లతో పనులు చేపట్టారు. ప్రస్తుతం మరో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయి. మరో రూ. 20 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయి.

## మెరుగైన వైద్య సేవలు..



పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్యం కేంద్రం

ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ దవాఖానలను అధునీకరించారు. మెరుగైన వైద్యసేవలందించే లక్ష్యంతో కొత్తగా పల్లె, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ఏరియా దవాఖానను జిల్లా దవాఖానగా అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో అధునాతన సౌకర్యాలు కల్పించారు. రూ. 17 కోట్లతో మతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో తెచ్చారు. ఓదెల మండలంలో 6 పల్లె దవాఖనాలు ఏర్పాటు చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం, సుల్తానాబాద్ మండలం కనుకులతో పీహెచ్‌సీలో ఏర్పాటు చేశారు.



తెలంగాణ డయాగ్నోస్టిక్స్ డిస్ట్రిక్ట్ హబ్

## టీ-హబ్ డయోగ్నోస్టిక్ సెంటర్

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 18, పట్టణ ప్రాంతాల్లో 6 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 104 సబ్ సెంటర్లు, 3సీహెచ్‌సీలు ఉన్నాయి. వీటి పరిధిలో అవసరమున్న వారి రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్రంలోని టీహబ్ డయోగ్నస్టిక్ సెంటర్‌కు పంపిస్తున్నారు. డయోగ్నోస్టిక్ సెంటర్‌లో 134 రకాల పరీక్షలు చేస్తున్నారు. వీటితో పాటు ఖర్చుతో కూడుకున్న సిటీస్కాన్, 2డీ ఎకో, అల్ట్రా సౌండ్, మ్యామొగ్రఫీ లాంటి స్కానింగ్ పరీక్షలు పేదలకు అందుబాటులోకి వచ్చాయి.

## అందుబాటులోకి డయాలసిస్ సెంటర్..

జిల్లా దవాఖానలో ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఇటు పెద్దపల్లి, జిల్లాలోని ఇతర ప్రాంతాల కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. దీంతో కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన బాధలు తప్పాయి. ఇక్కడే రోజుకు 20మంది కిడ్నీ బాధితులకు 24 గంటల పాటు సేవలు అందిస్తున్నారు.

## పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా..

జిల్లాల పునర్విభజన తర్వాత మేజర్ పంచాయతీగా ఉన్న పెద్దపల్లిని మున్సిపాలిటీగా ప్రకటించారు. 36 మంది కౌన్సిలర్లతో పాలకవర్గం కొలువు తీరింది. పట్టణ అభివృద్ధికి రూ.వందల కోట్లు మంజూరు చేశారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. అయ్యప్ప టెంపుల్ చౌరస్తా, జెండా చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అమర్చారు. ప్రధాన రహదారులపై డివైడర్లను నిర్మించడంతో పాటు సెంట్రల్ లైటింగ్‌ను అందుబాటులోకి తెచ్చారు. కూరగాయల మార్కెట్‌ను అప్‌గ్రేడ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఫిష్, చికెన్, మటన్, కూరగాయల మార్కెట్లను ఒకే దగ్గర నిర్మించారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారు.

## స్వచ్ఛతకు పెద్దపీట

రాష్ట్రంలోనే తొలి స్వచ్ఛ నియోజక వర్గం పెద్దపల్లి. 6 మండలాల్లో 15, 000 వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించారు. మరుగుదొడ్లతో పాటు స్నానాల గది నిర్మించిన మొదటి నియోజకవర్గం పెద్దపల్లే. పల్లె, పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు పల్లె పట్టణ ప్రగతితో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయి. పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలకు కొత్త శోభ వచ్చింది. ఊరూరా ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, శ్మశాన వాటికలు, నర్సరీలు, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్, హరిత మిత్ర అవార్డులు పెద్దపల్లి నియోజకవర్గాన్ని వరించాయి. రాష్ట్రంలోనే తొలిసారిగా హరిత మిత్ర అవార్డు పొందిన ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి నిలిచారు.

## పుష్కలంగా సాగునీరు..

పెద్దపల్లి వ్యవసాయాధారిత జిల్లా. రెండు పంటలు పండే సారవంతమైన నేలలున్న ప్రాంతం. తెలంగాణ రాక ముందు సాగు నీటి రంగాన్ని సమైక్య పాలకులు నిర్లక్ష్యం చేశారు. దీంతో నెర్రలుబారిన నేలలు, చివరి ఆయకట్టుకు సాగు నీరు అందని దయనీయ పరిస్థితులు ఉండేవి. రైతాంగం అందోళలు, రాస్తారోకోలు , ఎండిన పొలాలను తగలబెట్టిన ఘటనలు కోకోల్లలు. కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల్లోని చివరి ఆయ కట్టుకు నీరందేదికాదు. నియోజకవర్గానికి డీ–83, డీ–86 ప్రధాన ఎస్సారెస్పీ కాలువలతో పాటు ఉపకాలువల ద్వారా సాగు నీరందించాలి. కానీ అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో వానకాలం పంట మాత్రమే పండేది. కానీ ఇప్పుడు నెర్రలు బారిన నెలల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. పుష్కలంగా సాగునీరందడంతో బంగారు పంటలు పండుతున్నాయి.



## చెరువులు, కుంటలకు పునర్జీవం..

మిషన్ కాకతీయ కింద నియోజకవర్గంలోని 355 చెరువులకు రూ.11. 83 కోట్లతో 351 పునరుద్ధరించారు. పూడిక తీసి, తూములు, కట్టలు మరమ్మత్తు చేశారు. ఇప్పుడు ఎండకాలంలో చెరువుల్లో నిండుగా కళకళలాడుతున్నాయి. రెండు పంటలు పండుతున్నాయి.

## రాయపేటతో 4వేల ఎకరాలకు నీరు..

కాల్వశ్రీరాంపూర్ మండలం రాయపేటలో రూ.22.18 కోట్లతో నిర్మించిన రాయపేట రిజర్వాయర్‌తో మండలంలోని సుమారు 18కుంటలకు జలకళ వచ్చింది. హుస్సేన్ మియా వాగు నుంచి పైపులైన్లను వేసి రాయపేటలో రెండు గుట్టల మధ్య రిజర్వాయర్ నిర్మించారు. 4వేల ఎకరాల వరకూ సాగునీరందుతున్నది.

## నాణ్యమైన విద్య...

మన ఊరు – మన బడి ద్వారా ఓదెల మండలం 12 పాఠశాలలు ఎంపిక చేశారు. అధునీకరణ పనులు సాగుతున్నాయి. కాల్వ శ్రీరాంపూర్‌లో 16 స్కూల్స్ ఎంపిక చేయగా, రూ. 36 లక్షలు వ్యయంతో రెండు పాఠశాలల ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల పనులు ప్రగతిలో ఉన్నాయి. సుల్తానాబాద్‌యలో 12 స్కూల్స్ ఎంపిక కాగా, కదంబపూర్, గర్రెపల్లి పాఠశాలలో రూ. 29 లక్షలతో ఆధునీకరించారు. రూ. 40 లక్షల అంచనావ్యయంతో చేపట్టిన గర్రెపల్లి స్కూల్ ప్రహరీని నిర్మిస్తున్నారు. జూలపల్లి మండలంలో 13 స్కూల్ ఎంపిక చేశారు. ప్రస్తుతం రూ. 2 కోట్ల నిధులతో అధునీకరణ పనులు, పెద్దపల్లి మండలం రాఘవాపూర్ స్కూల్‌ను ఆధునీకరించారు.



మంథనిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు

## పల్లెలకు రహదారులు..

నియోజకవర్గంలోని అన్ని మండలాల కేంద్రాలను కలుపుతూ డబుల్ రోడ్డు నిర్మించారు. ఓదెల మండలంలో రూ.6 కోట్లతో మడక–గుంపుల డబుల్ రోడ్డు పనులు పురోగతిలోఉన్నాయి. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతిపెల్లి ఇదులాపూర్ మీదుగా మండల కేంద్రం వరకు 10 కిలో మేర బీటీ రోడ్డు నిర్మించారు. కాల్వశ్రీరాంపూర్ వెన్నపల్లి మీదుగా పెద్దపల్లి దాకా డబుల్‌రోడ్డు నిర్మించారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి మల్యాల మీదగా గుంపుల వరకు డబుల్ రోడ్డు అందుబాటులోకి వచ్చింది. పెద్దపల్లి కరీంగనర్ జిల్లాల వారధిగా సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల –వెగురుపల్లి మధ్య రూ. 47 కోట్లు ఖర్చుతో నిర్మించారు. జూలపల్లి మండలంలో వడ్కాపూర్ –కాచాపూర్ మధ్య, జూలపల్లి – కుమ్మరికుంట మధ్య రూ.కోటితో వంతెనలు నిర్మించారు. జూలపల్లిలో రూ. 50 లక్షలతో తహసీల్దార్ భవనాన్ని నిర్మించారు. జూలపల్లి మండలం కుమ్మరికుంటలో రూ. 8 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఎలిగేడు నుంచి పెద్దాపూర్ బీటీ రోడ్డు పనులు, పెద్దపల్లిలో రూ. 119 కోట్లతో నిర్మిస్తున్న కూనారం ఆర్వోబీ పనులు వేగంగా సాగుతున్నాయి.

## ఆలయాల ఆధునీకరణ..

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లన్న ఆలయానికి దేవాదాయశాఖ రూ. 50 లక్షల నిధులు మంజూరు చేసింది. ఆలయ అధునీకరణ, బంగారు పోచమ్మ, మదన పోచమ్మ ఆలయ పునరుద్ధరణ చేపట్టి పూర్తి చేశారు. పెద్దపల్లి మండలం రాగినేడులో శివాలయాన్ని నిర్మించారు.